# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 93 పేజీలు - 6 మంగళవారం 25 ఫిబ్రవరి 2025


## ఈ ప్రమాదాన్ని రాజకీయం చేయొద్దు: కోమటిరెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి24:** ఎస్ఎల్ బిసి ప్రమాదాన్ని రాజకీయం చేయడం సరికాదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఎస్ఎల్‌బిసి ప్రమాద స్థలి దోమల పెంటకు ఆయన బయలుదేరి వెళ్లారు. తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు నిరంతరం అక్కడ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. కోమ టిరెడ్డి మాట్లాడుతూ గతంలో తూప్రాన్ రైలు ప్రమాదంలో.. స్కూల్ విద్యార్థులు చనిపోతే కెసిఆర్ కనీసం పరామర్శించలేదని విమర్శించారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు అందరం కలిసికట్టుగా ఉండాలని చెప్పారు. ఆపదలో ఉన్నవారికి మనం మనోధైర్యం ఇవ్వాలని, బాధితులను సురక్షితంగా తీసు కురావడానికి సలహాలు ఇవ్వాలన్నారు. ఇది రాజకీయాలు మాట్లాడే సమయం కాదని.. అందరినీ బయటకు తెచ్చిన తర్వాత మళ్లీ పనులు మొదలు పెడతామని కోమటిరెడ్డి స్పష్టం చేశారు.



- తెలంగాణ పనుల్లో మోకాలడ్డుతున్న బిజెపి
- కెసిఆర్ అప్పులకుప్ప చేసి వెల్లారు
- కెసిఆర్ అరెస్ట్ కాకుండా అడ్డుకుంటున్నారు
- కాంగ్రెస్ పార్టీని బలహీనపర్చేందుకు కుట్రలు
- ఫామ్‌హౌస్‌కే కేసీఆర్ పరిమితం
- బీఆర్ఎస్ ఎవరికి ఓటు వేయాలో బహిర్గతం చేయాలి
- ఎమ్మెల్సీ ప్రచారంలో సిఎం రేవంత్ విమర్శలు

# ఎస్సీ వర్గీకరణలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

**తొలి అక్షరం/కరీంనగర్/నిజామాబాద్,ఫిబ్రవరి24:** ఎస్సీ వర్గీకరణ అంశంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా దిగజారిందో వివరించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను కేసీఆర్ పాలనలో రూ.7 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అప్పుల వల్ల రాష్ట్రం ప్రతినెలా రూ.600 కోట్ల వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది గత ప్రభుత్వ నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఉద్యోగులకు ఎప్పుడూ మొదటి తేదీన వేతనాలు ఇవ్వలేదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా, కొత్త నోటిఫికేషన్లు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. ఆయన పాలనలో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయిందని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఏ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో నోటిఫికేషన్ల హామీలు ఇచ్చినా, అధికారంలో ఉన్నప్పుడు వాటిని అమలు చేయకపోవడం ప్రజలను మోసం చేసినట్లేనని ఆయన అభిప్రాయపడ్డారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్,మంచిర్యాలలో మాట్లాడిన సీఎం.. పీఎం మోదీ హైదరాబాద్ వచ్చి మందకృష్ణ వివరాలు 2లో

# భారత్ మాటలే కాదు.. చేతల్లో చూపిస్తున్నాం

- వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశం
- ప్రపంచ బ్యాంక్ వ్యాఖ్యలను గుర్తు చేసిన ప్రధాని
- గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ

**తొలి అక్షరం/భోపాల్, ఫిబ్రవరి 24:** భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోను చూపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఆర్థికరంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగు తోందని ప్రపంచ బ్యాంకు చెప్పిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరుగుతోన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో సోమవారం మాట్లాడిన ఆయన.. సదస్సులో పాల్గొన్న వారికి క్షమాపణలు తెలియజేశారు. తాను ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని చెప్పారు. 10,12




తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష ప్రారంభమయ్యే సమయం.. నేను రాజ్‌భవన్ నుంచి బయల్దేరే వివరాలు 2లో

## ఎమ్మెల్సీ కోటా ఎన్నికల షెడ్యూల్ విడుదల




## కుంభమేళా తిరుగు ప్రమాణంలో ప్రమాదం

- మృత్యువాత పడ్డ జహీరాబాద్ ఇరిగేషన్ డిఇ దంపతులు
- ప్రమాదంలో కారు డ్రైవర్ కూడా మృతి



## ఇందిరమ్మ రాజ్యంలో ప్రాణాలకు విలువ లేదు

- ఒక పక్క ప్రమాదం జరిగితే...



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి24:** ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు, కూలీల ప్రాణాలకు విలువ లేదని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు.. ఎనిమిది మందిని బలిపీఠం ఎక్కించి, గ్రాడ్యుయేట్స్‌కు గాలం వేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి వివరాలు 2లో



## మేడిగడ్డ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు

- తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు

## ఇరు రాష్ట్రాలు తేల్చుకోండి

- ఇరు రాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలి
- నీటి పంపకాలపై కేఆర్ఎంబీ వెల్లడి
- కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం

**తొలి అక్షరం/హైదరాబాద్, ఫిబ్రవరి 24:** కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం జరిగింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో మిగిలిన కాలానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నీటి వాటాలపై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కేఆర్ఎంబీ ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో హైదరాబాద్ జలసౌధలో సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శితో బోర్డు ఛైర్మెన్ సమావేశానికి హాజరయ్యారు. వివరాలు 2లో

## మాజీ సీఎంపై మంత్రి కొండా సురేఖ సెటైర్

# ఒక వైపు ర్యాట్ హోల్ టీమ్.... ఇంకో వైపు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు..

- జోరుగా రెస్క్యూ ఆపరేషన్

**తొలి అక్షరం/దోమల పెంట,ఫిబ్రవరి 24:** ఎస్ ఎల్ బి సీ టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న వారిని వెలికితీయడానికి కేంద్ర, రాష్ట్ర విపత్తు బృందాలతో పాటు ఆర్మీ, నేవి, సింగరేణి, కేంద్ర ప్రభుత్వ రహదారుల విభాగం, జేపీ, నవయుగ లకు చెందిన ఉన్నతాధికారుల బృందం ఇప్పటివరకు ఏడు సార్లు టన్నెల్ లో తనికీలు నిర్వహించాయి.వీరి బృందంలో దాదాపు 584 నిపుణులైన సిబ్బంది ఉన్నారు. ఉత్తరాకండ్ లో జరిగిన విపత్తులలో



ఈ బృందాలు రెస్క్యూ ఆపరేషనలను వివరాలు 2లో

## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా విజేందర్ గుప్తా

- మూజువాణి ఓటుతో ఏకగ్రీవంగా ఎన్నిక





## ఏఐ సిటీలో పెట్టుబడులు పెట్టండి: శ్రీధర్ బాబు

- క్వీన్స్ లాండ్ ప్రభుత్వ ప్రతినిధులను కోరిన మంత్రి శ్రీధర్ బాబు

**తొలి అక్షరం/హైదరాబాద్, ఫిబ్రవరి 24:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేయనున్న 'ఏఐ సిటీ'లో పెట్టుబడులు పెట్టాలని ఆస్ట్రేలియా క్వీన్స్ లాండ్ ప్రభుత్వ ప్రతినిధులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. క్వీన్స్ లాండ్ రాష్ట్ర ఫైనాన్స్, ట్రేడ్, ఎంప్లాయ్ మెంట్ అండ్ ట్రైనింగ్ మంత్రి 'రాసిన్ బేట్స్' ఆధ్వర్యంలోని బృందం సోమవారం బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 'తెలంగాణ-క్వీన్స్‌లాండ్' మధ్య ప్రాధాన్య రంగాల్లో సంబంధాలను మెరుగుపర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వివరాలు 2లో

# ఇరు రాష్ట్రాలు తేల్చుకోండి

(మొదటి పేజీ తరువాయి)

ఏపీ ఎక్కువ నీటిని వినియోగించుకున్నందన్న తెలంగాణ శ్రీశైలం నుంచి ఏపీ నీటి వినియోగాన్ని పూర్తిగా ఆపాలని డిమాండ్ చేసింది. నీటి అవసరాలపై ఇరురాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలన్న కేఆర్ఎంబీ సాగర్ కింద పంటల దృష్ట్యా నిర్ణయం తీసుకోవాలని కోరింది. ప్రస్తుత ఏడాది కృష్ణా జలాల్లో తెలంగాణకు 131, ఆంధ్రప్రదేశ్ కు 27 టీఎంసీలు మిగిలి ఉన్నాయని ఇటీవల బోర్డు తేల్చింది. ఈ నెల11 వ తేదీ వరకు నాగార్జున సాగర్?లో 510 అడుగుల పైన 63, శ్రీశైలంలో 834 అడుగుల పైన 30 టీఎంసీల నీరు మిగిలి ఉంది. రెండు జలాశయాల్లో నీటి నిల్వలు, జూన్ - జూలై వరకు తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని వివిధ ఔట్ లెట్ల నుంచి నీరు తీసుకునే ప్రణాళిక వివరాలు ఇవ్వాలని రెండు రాష్ట్రాలను ఇప్పటికే బోర్డు కోరింది. అటు ఆంధ్రపదేశ్ ఎక్కువ నీటిని ఉపయోగించుకుంటోందని, తెలంగాణ ప్రభుత్వం బోర్డు కేంద్ర ప్రభుత్వానికి కొన్ని రోజులు క్రితం ఫిర్యాదు చేసింది.

# ఒక వైపు ర్యాట్ హెూల్ టీమ్... ఇంకో వైపు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు..

(మొదటి పేజీ తరువాయి)

సమర్థవంతంగా నిర్వహించాయి. వీరితోపాటు 14 మంది ర్యాట్ ( ర్యాట్ హెూల్ టీమ్)మైనర్స్ ల సేవలను ముమ్మరంగా ఉపయోగిస్తున్నారు. వీరితోపాటు , టన్నెల్ లో ఉన్న వారి ఆచూకి తెలుసుకునేందుకు స్నిప్పర్ డాగ్స్ లను కూడా రప్పించారు.అయితే, నీరు ఉన్నందున ఈ స్నిప్పర్ డాగ్స్ లోపలికి వెళ్లలేక పోయాయి. ఇప్పటికే డ్యామేజి అయిన కన్వీయర్ బెల్ట్ కు మరమ్మత్తులు చేపట్టారు.కాగా, టన్నెల్ లోపలికి పై నుండి రంధ్రం చేసి లోపలికి వెళ్ళాలన్న (వర్టికల్ డ్రిల్లింగ్ ) ప్రతిపాదనను తోసిపుచ్చారు. 5 గ్యాస్ కట్టింగ్ మిషన్లు రేయిం, పగల్లు పని చేస్తున్నాయి. కాగా, టన్నెల్ లో సహాయ కార్యక్రమాలను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నేడు ఉదయం నుండి దోమలపెంట ప్రాజెక్టు సైట్ లో ఉండి పర్యవేక్షిస్తున్నారు.


# ఏఐ సిటీలో పెట్టుబడులు పెట్టండి: శ్రీధర్ బాబు

(మొదటి పేజీ తరువాయి)

చర్చించినట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. త్వరలో రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ గురించి ప్రత్యేకంగా వివరించామన్నారు.జీవ విజ్ఞానం, ఔషధ తయారీ రంగంలో అగ్రగామిగా ఉన్న తెలంగాణతో కలిసి పని చేసేందుకు ప్రతినిధుల బృందం ఆసక్తి వ్యక్తం చేసిందన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే క్రీడా విశ్వ విద్యాలయానికి సహకరించాలని కోరగా అంగీకరించారన్నారు. స్కిల్ యూని వర్సిటీ ఏర్పాటును ప్రత్యేకంగా అభినందించారని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన కోర్సులపై బృంద సభ్యులు ఆసక్తి వ్యక్తం చేశారన్నారు. క్వీన్స్ లాండ్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ సీఈవో జస్టిన్ మెక్ గవాన్, ఆస్ట్రేలియన్ కాన్సుల్ జనరల్(బెంగళూర్) హిల్లరీ మెక్ గెచీ, ఆస్ట్రేలియన్ కాన్సుల్ జనరల్(బెంగళూర్) కన్సల్ ఆండ్రయా కాలిస్టర్, పాలసీ రీసెర్చ్ అసోసియేట్ కృతికా సుబ్రహ్మణ్యన్, ట్రేడ్ కమిషనర్ అభినవ్ భాట్ల, మనీష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా విజేందర్ గుప్తా

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి 24:** అసెంబ్లీ స్పీకర్‌గా రోహిణి నియోజకవర్గం సీనియర్ బీజేపీ ఎమ్మెల్యే విజేందర్ గుప్తా ఎన్నికయ్యారు. అసెంబ్లీ సమావేశాలు సోమవారంనాడు ప్రారంభం కాగా, స్పీకర్ పదవికి విజేందర్ గుప్తా పేరును ముఖ్యమంత్రి రేఖా గుప్తా ప్రతిపాదిం చారు. దీనికి బీజేపీ ఎమ్మెల్యే మంజిందర్ సింగ్ సిర్సా మద్దతు పలికారు. అనంతరం మూజువాణి ఓటుతో విజేందర్ గుప్తా ఎన్నికయ్యారు.సభా సంప్రదాయం ప్రకారం స్పీకర్‌గా విజేందర్ గుప్తా ఎన్నిక కాగానే ఆయనను ముఖ్యమంత్రి రేఖా గుప్తా, విపక్ష నేత సాదరంగా స్పీకర్ సీటు వరకూ తోడ్కొని వెళ్లారు. ఇటీవల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులందరికి కంటే ఎక్కువ మెజారిటీతో విజేందర్ గుప్తా గెలిచారు. తన సమీప ఆప్ అభ్యర్థిపై 37,000 ఆధిక్యంతో ఆయన గెలుపొందారు. కాగా, సోమవారంనాడు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే ప్రొటెం స్పీకర్ అరవింద్ సింగ్ లవ్లీ చేత లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయించారు. తొలుత రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేయగా, క్యాబినెట్ మంత్రులు, ఇతర బీజేపీ ఎమ్మెల్యేలు, ఆప్ ఎమ్మెల్యేలు వరుసగా ప్రమాణస్వీకారం చేశారు. ఒకవైపు అసెంబ్లీ సమావేశా లు జరుగుతుండగానే బీజేపీ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఆప్ ప్రయత్నాలు ప్రారంభించింది. మహిళలకు రూ.2.500 ఆర్థిక సాయం ఇస్తామని ఎన్నికల్లో బీజేపీ ఇచ్చిన వాగ్దానాన్ని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఎం రేఖాగుప్తా కార్యాలయం వద్ద మాజీ ముఖ్యమంత్రి అతిషి, ఆప్ ఎమ్మెల్యేలకు నిరసనలకు దిగారు. మార్చి 8వ తేదీన తొలి ఇన్‌స్టాల్‌మెంట్ మహిళా లబ్ధిదారులకు చేరాలని డిమాండ్ చేశారు.



# ఎస్సీ వర్గీకరణలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

మాదిగను కౌగిలించుకుంటారని, కానీ వర్గీకరణ మాత్రం చేయరని విమర్శించారు. తాము వర్గీకరణపై అసెంబ్లీ తీర్మానం చేసి ఆమోదింపజేశామని గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రోకు అనుమతి రాకుండా కేంద్రంపై కిషన్ రెడ్డి ఒత్తిడి తెచ్చారని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనకు నిధులు రాకుండా అడ్డుకున్నారు, నాకు క్రెడిట్ వస్తదని తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. సట్టభద్రులు అండగా నిలబడండి.. కేంద్రంతో కొట్లాడి నిధులు తెస్తానని సిఎం అన్నారు. కేటీఆర్ ను అరెస్టు చేయకుండా బీజేపీ అడ్డుకుంటోంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బీఆర్ఎస్ ను బీజేపీ బ్లాక్ మెయిల్ చేస్తోందన్నారు. కేటీఆర్ అరెస్టు కాకుండా చూస్తున్నందుకు బీజేపీకి బీఆర్ఎస్ సహకరిస్తోంది. కార్ రేసులో కేటీఆర్ ను ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదు.. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావును ఎప్పుడు విదేశాల నుండి రప్పిస్తారు. బండి సంజయ్ శాఖ పనే కదా ఇది..? సారు రాగానే బొక్కలో వేస్తాం.. వారితో చీకటి ఒప్పందాలు చేసుకుని కాపాడుతున్నారు. ?ూగితాలు ఇచ్చి డ్రామాలు చేస్తున్నారని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం ఏడాది వ్యవధిలోనే 55,163 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, ఇందులో 11,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కూడా చేపట్టామని వెల్లడించారు. అంతేకాదు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా పూర్తిస్థాయిలో సేవా నిధులు అందించలేని స్థితికి రాష్ట్రాన్ని కేసీఆర్ ప్రభుత్వం నెట్టివేసిందని విమర్శించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రూ.8 వేల కోట్ల పెండింగ్ బకాయిలు ఉండగా, తమ ప్రభుత్వం వచ్చాక వాటిని చెల్లించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల పాటు ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలను నిర్లక్ష్యం చేసిందని, దీని వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధ్యాయుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని, పదోన్నతులు, బదిలీలను అమలు చేసినట్లు వివరించారు. రాహుల్ గాంధీ ఆశయాల మేరకు తెలంగాణ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎవరూ చేయలేని సాహసం చేసి, కులగణనను చేపట్టిందని ప్రకటించారు. వందేళ్లుగా జరగని కులగణనను సమర్థవంతంగా నిర్వహించి, సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం పాటుపడుతోందని స్పష్టం చేశారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కులగణనను మరింత విస్తృతంగా అమలు చేస్తామని అన్నారు.కేసీఆర్‌పై తన విమర్శలను మరింత తీవ్రతరం చేసిన రేవంత్ రెడ్డి, ప్రజలు ఆయనను తిరస్కరించినప్పటికీ ఆయనలో మార్పు రాలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఓడిపోయినా, ప్రజల తీర్పును గౌరవించకుండా కేసీఆర్ కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ ప్రజా సేవను విడిచిపెట్టి ఫామ్ హౌస్ రాజకీయాల్లో మునిగిపోయారని, తెలంగాణ ప్రజలకు అతనిలో ఇక నమ్మకం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంతో పేగు బంధం తెంచుకొని పార్టీ పేరు కూడా మార్చుకోవడం రాజకీయ దివాళా తీయడమేనని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం ఏడాది కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని, ప్రజలు వాటిని గమనించి మద్దతు ఇవ్వాలని రేవంత్ రెడ్డి కోరారు.

# భారత్ మాటలే కాదు.. చేతల్లో చూపిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

సమయం ఒకటే. అప్పుడు నేను వస్తే భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కావొచ్చు. దాంతో విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉంది. అందుకే వారంతా పరీక్షా కేంద్రాలకు వెళ్లిన తర్వాత రాజ్‌భవన్ నుంచి బయల్దేరాలనుకున్నాను. దాంతో 15-20 నిమిషాలు ఆలస్యమైంది. ఇక్కడ మీకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు కోరుతున్నానని మోదీ మాట్లాడారు. భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉందని మోదీ అన్నారు. జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం. వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది. రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇక్కడ భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనపై దృష్టిసారించింది. 20 సంవత్సరాలకు ముందు ఇక్కడికి రావాలంటే పెట్టుబడిదారులు ఆలోచించేవారు. కానీ ఇప్పుడు పెట్టుబడుల పరంగా ముందువరుసలో ఉంది. అలాగే సౌరశక్తిలో భారత్ సూపర్ పవర్‌గా మారిందని ఐక్యరాజ్యసమితికి చెందిన ఓ విభాగం కీర్తించింది. ఇతర దేశాలు మాటలతో ఆగిపోతుంటే.. భారత్ చెప్పింది చేసి చూపించిందని ఆ సంస్థ పేర్కొంది. ఈ వ్యాఖ్యలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. మంగళవారం కూడా ఈ సమ్మిట్ జరగనుంది. దీనికి 60 దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ఆయా దేశాల దౌత్యవేత్తలు పాల్గొన్నారు. భారత వ్యాపారరంగ ప్రముఖులు కుమార్ మంగళంబిర్లా, గౌతమ్ అదానీ, నాదిర్ గోద్రెజ్ తదితరులు హాజరయ్యారు.

# ఎమ్మెల్సీ కోటా ఎన్నికల షెడ్యూల్ విడుదల




**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 24:** తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఏపీలోని ఐదుగురు, తెలంగాణలోని ఐదుగురు ఎమ్మెల్సీల ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్‌ను ప్రకటించింది. తాజా షెడ్యూల్ ప్రకారం మార్చి 3వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. మార్చి 20వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారు. తెలంగాణలో మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాశ్ రెడ్డి, మల్లేశం ఎగ్గే, మీర్జా రియాజుల్ హాసన్ ఎఫెందీ.. ఏపీలో కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, పరచూరి అశోక్ బాబు, బి. తిరుమల నాయుడు, యనమల రామకృష్ణుడు పదవీకాలం మార్చి 30వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆయా స్థానాల ఎన్నికలకు ఈసీ షెడ్యూల్‌ను ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం మార్చి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. 10వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తున్నారు. 11వ తేదీన స్క్రుటినీ ఉంటుంది. మార్చి 13వ తేదీలోపు నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు గడువునిచ్చారు. ఇక మార్చి 20 వ తేదీన ఉదయం 9 గంటల నుంచి 4 గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు కౌంటింగ్ చేపడతారు. మార్చి 24వ తేదీలోపు మొత్తం ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది.

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రాణాలకు విలువ లేదు

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధమయ్యారని కేటీఆర్ విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది ఆచూకీ తెలియని ఈ విపత్కర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మునిగితేలడం దిగజారుడు రాజకీయమేనని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రికే జరిగిన ఘోర దుర్ఘటనపై సీరియస్‌నెస్ లేకపోతే, ఇక అధికార యంత్రాంగానికి ఎక్కడ ఉంటది, రెస్క్యూ ఆపరేషన్ ఎలా ముందుకు సాగుతదని ప్రశ్నించారు. ఓట్ల వేటలో జిల్లాలకు జిల్లాలు చుట్టి వచ్చేందుకు ముఖ్యమంత్రికి సమయం ఉంది కానీ.. ఒక్కసారి క్షతగాత్రుల ఆర్తనాదాలతో మిన్నంటుతున్న ఎస్ఎల్బీసీ టన్నెల్‌కు వెళ్లే టైమ్ లేదా అని నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ప్రాణాలకు ఇచ్చే విలువ ఇదేనా అంటూ ధ్వజమెత్తారు. ప్రజాపాలన అంటే నోట్ల వేట.. ఓట్ల వేట మాత్రమేనా అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఓవైపు సహాయక చర్యలు కొలిక్కి రాకముందే, ఇరుక్కున వారు బతికుండే అవకాశం కనిపించడం లేదని సర్కారు చేతులెత్తేస్తున్న తీరు, మరోవైపు సహాయక చర్యలను పర్యవేక్షించి, బాధితుల కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత మరిచి ఎన్నికలే మా తొలి ఎజెండా అనే ముఖ్యమంత్రి, సర్కారుకు కనీస మానవత్వం కూడా లేదా అన్నారు. రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు, ఎనిమిది మందిని బలిపీఠం ఎక్కించి గ్రాడ్యుయేట్స్ కు గాలం వేసేందుకు సిద్ధమైన సీఎంను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. సరైన సమయంలో కాంగ్రెస్‌కు కర్రుగాల్చి వాత పెడ్తారని ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మాజీ సీఎంపై మంత్రి కొండా సురేఖ సెటైర్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 24:** కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీకి రాకపోవడంపై మంత్రి కొండా సురేఖ తనదైన శైలిలో సెటైర్ వేశారు. నిన్న జరిగిన భారత్-పాక్ క్రికెట్ మ్యాచ్‌లో కోహ్లీ బద్దలు కొట్టిన రికార్డును ప్రస్తావిస్తూ మాజీ సీఎంపై మంత్రి కొండా సురేఖ పలు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రజలకు అందుబాటులో లేకపోవడం పెద్ద రికార్డే కదా అంటూ సెటైర్ వేశారు. దుబాయ్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీం ఇండియా ఘన విజయం సాధించడం హర్షణీయమన్నారు. 6 వికెట్ల తేడాతో భారత్ బంపర్ విక్టరీ కొట్టిన విషయం అందరం టీవీలో చూసి సంబురపడ్డామన్నారు. 14 వేల రన్నులు కొట్టి విరాట్ కోహ్లీ రికార్డు బద్దలు కొట్టగా... మన రాష్ట్ర ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా దాదాపు ఈ 14 నెలల కాలంలో 14 రోజులు కూడా అసెంబ్లీకి రాలేదన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలకి అందుబాటులో ఉండకపోవడం దేశ రాజకీయ చరిత్రలో పెద్ద రికార్డే కదా అంటూ ఎద్దేవా చేశారు. 14 వేల రన్నులు చేసిన విరాట్ కోహ్లీ ఒకవైపు వార్తల్లో పతాక శీర్షికలలో నిలిస్తే... 14 నెలలుగా ఇంకా విరాట పర్వం వీడని ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా వార్తల్లోకి ఎక్కడం ఆలోచించాల్సిన విషయం కాదా? అంటూ మంత్రి సురేఖ ట్వీట్ చేశారు.



# కుంభమేళా తిరుగు ప్రమాణంలో ప్రమాదం

- మృత్యువాత పడ్డ జహీరాబాద్ ఇరిగిషన్ డిఇ దంపతులు
- ప్రమాదంలో కారు డ్రైవర్ కూడా మృతి



**తొలి అక్షరం/వారణాసి/సంగారెడ్డి,ఫిబ్రవరి24:** మహాకుంభమేళాకు వెళ్లివస్తూ తిరుగు ప్రయాణంలో జరిగిన ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందారు. వీరంతా సంగారెడ్డి జిల్లా వాసులుగా గుర్తించారు. కుంభమేళా ముగింపు దశకు చేరుకోవడంతో ఎంతో మంది భక్తులు తరలివెళ్లి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేస్తున్నారు. అందరిలాగే సంగారెడ్డి జిల్లాకు చెందిన కొందరు భక్తులు మహాకుంభమేళాకు వెళ్లారు. అక్కడ పుణ్యస్నానాలు ఆచరించారు. మహాకుంభమేళాలో పుణ్యస్నానాలు ఆచరించడంపై వారంతా ఎంతో భక్తిపారవశ్యంతో మునిగిపోయారు. తిరిగి సొంత జిల్లాకు వెళ్లేందుకు పయనమయ్యారు. కానీ అంతలోనే అనుకోని ఘటన పెను విషాదాన్ని నింపింది. వీరు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వారణాసి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు సంగారెడ్డి జిల్లా వాసులు మృత్యువాతపడ్డారు. కుంభమేళాకు వెళ్లి వస్తుండగా భక్తులు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. రోడ్డుపై వస్తుండగా వారికి ఎదురుగా ఉన్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయే సమయంలో అటుగా వస్తున్న టిప్పర్‌ను కారు బలంగా ఢొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో జహీరాబాద్ ఇరిగేషన్ డీఈ వెంకటరామిరెడ్డి (46), భార్య విలాసిని (40) మృతి చెందారు. అలాగే కారు డ్రైవర్ మల్లారెడ్డికి కూడా మృత్యువాతపడ్డారు.

# మేడిగడ్డ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు

- తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 24:** మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిన ఘటనలో భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేసీఆర్, హరీశ్? రావు హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. దీంతో హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగడానికి నాసిరకమైన నిర్మాణంతో పాటు సరైన డిజైన్ లేకపోవడమే కారణమంటూ భూపాలపల్లికి చెందిన రాజలింగమూర్తి భూపాలపల్లి లోయర్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిని లోయర్ కోర్టు కొట్టివేయడంతో జిల్లా న్యాయస్థానంలో రాజలింగమూర్తి క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. రాజలింగమూర్తి పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్?రావుతో కలిపి ఆరుగురికి నోటీసులను జారీ చేసింది. భూపాలపల్లి జిల్లా కోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేసీఆర్, హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జిల్లా కోర్టుకు పరిధి లేకున్నా పిటిషన్‌ను విచారణకు స్వీకరించిందని సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులకు ఇది విరుద్ధమని కేసీఆర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గత విచారణ సందర్భంగా జిల్లా కోర్టు ఉత్తర్వులను హైకోర్టు సస్పెండ్ చేసింది. ఫిర్యాదుదారు రాజలింగమూర్తి గత వారం హత్యకు గురయ్యాడు. విచారణ సందర్భంగా ఈ విషయం హైకోర్టులో ప్రస్తావనకు వచ్చింది. జిల్లా కోర్టులో ఫిర్యాదు చేసిన వ్యక్తి మృతి చెందిన తర్వాత ఇక ఆ పిటిషన్‌ను ఎలా విచారిస్తారని హైకోర్టు ప్రశ్నించింది. ఫిర్యాదుదారు మృతి చెందినా పిటిషన్‌ను విచారించొచ్చని వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఈ మేరకు సుప్రీంకోర్టు తీర్పును చదివి వినిపించారు. మేడిగడ్డ బ్యారేజీ వల్ల లక్షా 30వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందన్న విషయాన్ని ఫిర్యాదుదారు తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు పీపీ వాదించారు. ఇందులో ప్రజాప్రయోజనం ఉన్న దృష్ట్యా పిటిషన్‌ను విచారించొచ్చని పీపీ వాదించారు. గతంలో ఇదే హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం జిల్లా కోర్టుకు ఉత్తర్వులు జారీ చేసే అధికారం లేదని ఆ ఉత్తర్వులను కొట్టివేయాలని కేసీఆర్, హరీశ్? రావు తరఫు న్యాయవాది కోరారు. ఈ మేరకు హైకోర్టు తీర్పును చదివి వినిపించారు. రాజలింగమూర్తి ఫిర్యాదును భూపాలపల్లి లోయర్ కోర్టు కొట్టివేయగా ఫిర్యాదుదారు జిల్లా కోర్టును ఆశ్రయించారని ఈ పిటిషన్‌పై తీర్పును పున పరిశీలించాలని జిల్లా కోర్టు కింది కోర్టును ఆదేశించి ఉండాల్సిందని హైకోర్టు అభిప్రాయపడింది. ఇరువైపుల వాదనలు ముగియడంతో హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

## విద్యుత్ షాక్‌తో మహిళా మృతి




**తొలి అక్షరం/నర్సింహులపేట, ఫిబ్రవరి 24:** మండలంలోని వంతడపుల స్టేజి గ్రామానికి చెందిన ముదిశెట్టి శైలజ (30) ఆదివారం రాత్రి విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. రాత్రి కారం, పిండి పట్టే మిల్లుకు శుభ్రం చేస్తు, పట్టా కప్పుతున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురైంది. వెంటనే గమనించిన తల్లి జయమ్మ , పక్కన ఉండే వారి సహాయంతో 108 లో హాస్పిటల్ కు తీసుకెళ్లగా చనిపోయింది అని తెలిసింది, మృతురాలికి ఓ కుమారుడు ఉన్నారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ సోమవారంతెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగిన వ్యక్తి, చికిత్స పొందుతూ మృతి



**తొలి అక్షరం/దంతాలపల్లి ఫిబ్రవరి 24:** మహబూబాబాద్ జిల్లా, దంతాలపల్లి మండలంలోని, వేములపల్లి గ్రామానికి చెందిన మట్టపల్లి వెంకన్న,వయసు 55 సంవత్సరములు,ఇతను గత రెండు సంవత్సరాల కిందట తన గ్రామంలో ఇల్లు నిర్మించుకున్నాడు.ఆ సమయంలో తనకు తెలిసిన వాళ్ళ దగ్గర సుమారు ఎనిమిది లక్షలు అప్పు తీసుకున్నాడు.అలాగే తన కొడుకు చదువుల విషయంలో కూడా కొంత అప్పు చేసినాడు. అట్టి అప్పు ఎలా తీర్చాలి అనే బాధతో,ఆర్థిక ఇబ్బందులతో సోమవారం రోజు ఉదయం పది గంటల సమయంలో తన ఇంటి వద్ద వ్యవసాయ అవసరాలకు తీసుకొచ్చుకున్న పురుగుల మందు త్రాగగా, వెంటనే చికిత్స కోసం సూర్యాపేట గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఇదే రోజు మధ్యాహ్నం 12:30 గంటలకు చనిపోయినాడు. మృతుని భార్య మట్టపల్లి ఉప్పలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది అని స్థానిక ఎస్సై పి రాజు తెలిపారు.

## కుట్టు శిక్షణ కేంద్రాలను సందర్శించిన ఎంపీడీఓ వివేక్ రామ్





**తొలి అక్షరం/దంతాలపల్లి ఫిబ్రవరి 24:** దంతాలపల్లి మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామంలో ఆజాద్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి కుట్టు మిషన్ శిక్షణ కేంద్రంను సోమవారం రోజు మండల ఎంపీడీఓ సందర్శించి అభినందించారు.వారు పట్టుదలతో నేర్చుకుంటున్నా విధానాన్ని అభినందించి వారికి హాస్టల్ మరియు స్కూల్ పిల్లల వర్క్ ఆర్డర్స్ ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని ఎంపీడీఓ మాట ఇచ్చి ఎంకరేజ్ చేయడం జరిగింది. ఈరోజు కార్యక్రమంలో ఎంపీవో అప్సర్ పాషా,ఆజాద్ చంద్ర శేఖర్, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## చింతల ఐలయ్య శివయ్య స్వామి ఇరుముడి కార్యక్రమనికి హాజరై ఆశీర్వదించిన మేకల నాగన్న యాదవ్

**తొలిఅక్షరం/కురవి మహబూబాబాద్ ఫిబ్రవరి 24:** ఈరోజు మహబూబాబాద్ కేంద్రంలో గల శివపార్వతి లింగేశ్వర స్వామి దేవాలయంలో రాజోలు గ్రామ వాస్తవ్యులు చింతల,ఐలయ్య స్వామి శివయ్య మాల ధరించిన సందర్భంగా ఇరుముడి కార్యక్రమానికి హాజరై స్వామిని ఆశీర్వదించిన మేకల నాగన్న యాదవ్ ఈ కార్యక్రమం లో మేకల గంగాధర్ యాదవ్. పోతుల మల్లీ యాదవ్. పచ్చిపాల సురేష్ యాదవ్. ఆవిరబోయిన వీరన్న యాదవ్. కోల రమేష్ తదితరులు పాల్గొన్నారు



## సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో వరుసగా 8, 9వ ర్యాంకులను సాధించిన సేంట్ మేరీ పాఠశాల విద్యార్థులు





**తొలి అక్షరం/దంతాలపల్లి ఫిబ్రవరి 24:** దంతాలపల్లిలోని సెయింట్ మేరీస్ హైస్కూల్, %CLB% ( చుక్క లక్ష్మీబాయమ్మ) 15వ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో అత్యుత్తమ ఫలితాలతో తన అకడమిక్ ఎక్సలెన్స్‌ను మరోసారి నిరూపించుకుంది. %VII% స్టాండర్డ్‌కి చెందిన పి. చంద్రవేష్ ప్రతిష్టాత్మకమైన స్టేట్ 2వ ర్యాంక్ సాధించగా, %III% స్టాండర్డ్‌కి చెందిన కృషిఖా మరియు %II% స్టాండర్డ్‌కి చెందిన పి. పూజిత వరుసగా 8వ మరియు 9వ ర్యాంకులను సాధించారు.మరింత ఆకర్షణీయమైన విషయం ఏమిటంటే, సెయింట్ మేరీస్ హైస్కూల్‌కు చెందిన మెజారిటీ విద్యార్థులు 100 కంటే తక్కువ ర్యాంకులు సాధించారు, అకడమిక్ ఎక్సలెన్స్ పట్ల పాఠశాల యొక్క నిబద్ధతను ప్రదర్శిస్తారు. కరస్పాండెంట్ మరియన్న మరియు చైర్‌పర్సన్ విజయ నేతృత్వంలోని పాఠశాల యాజమాన్యం అకడమిక్ ఎక్సలెన్స్‌కు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించి, తిరుగులేని మద్దతు మరియు దృష్టిని అందించింది.ప్రిన్సిపాల్ క్రాంతి కుమార్ మార్గదర్శకత్వంలో యువకులను తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమించిన మా ఉపాధ్యాయుల కృషికి, అంకితభావానికి ఈ ఘనత ఒక నిదర్శనం అని అన్నారు.హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ ప్లాటినం జూబ్లీ ఆడిటోరియంలో అంగరంగ వైభవంగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను సన్మానించి మెమొంటోలు, సర్టిఫికెట్‌లను అందజేశారు.విద్యార్థులు సాధించిన విజయానికి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు మరియు వారి విద్యా విషయాలలో వారు నిరంతరం విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## కనీస మద్దతు ధరతో మిర్చి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి



**తొలి అక్షరం/కురవి మహబూబాబాద్ ఫిబ్రవరి 24:** మిరప పంటను ప్రభుత్వమే కనీస మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.కురవి మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భారీ పెట్టుబడి పెట్టి మిరప పంట పండించిన రైతాంగానికి దిగజారిన ధర తో రైతులు దిగాలుపడి తీవ్ర ఆందోలనలో ఉన్నారని, తక్షణమే ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా కింటా మిర్చికి 20 నుండి 25 వేల రూపాయలకు కొనుగోలు చేసి రైతాంగాన్ని ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు రైతు భరోసా నగదు త్వరిత గతిన జమ చేయాలని,2లక్షల బ్యాంకు రుణాలు మాఫచేయాలని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరీ చేయాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ ,బుర్ర సమ్మయ్య ,కన్నె వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## ఇల్లందులో సంత్ శ్రీ శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి

- ముఖ్య అధితిగా పాల్గొన్న ఎమ్మెల్యే కొరం కనకయ్య

**తొలిఅక్షరం/బయ్యారం ఫిబ్రవరి 24:** భద్రది కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండల కేద్రం లో ఈ రోజు జరిగిన సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286జయంతి ముగింపు వేడుక సభలో మన ప్రియతమా నాయకులు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కోరం కనకయ్య ముఖ్య అధితిలుగా పాల్గొనటం జరిగింది ఈ సందర్భంగా సింగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సపవత్ రాందాస్ నాయక్, మాట్లాడుతు సేవాలాల్ మహారాజ్ తండాల నావబుల్ పెత్తనం సమయం దాడులు చేసి బంజారా దర్మం స్థాపించి తండాలలో మ రాజాం ఉండాలని ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేసిన ఆ ఘనత అది కేవలం సేవాలాల్ మహారాజ్ కు దక్కుతూదాని అయన అన్నారు ఈ కార్యక్రమంలో సింగారం గ్రామ నాయకులు బాధవత్ సెట్రం నాయక్, గుగులోత్ మహేష్, బానోత్ బావసింగ్, గంగావత్ రవి నాయక్, బాధవత్ దేవుజా, బాధవత్ రాంచంద్రు, గంగవత్ రాంకీ, సపవత్ రాందాస్, శ్రీను, మురారి, తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అభిమానికి ఎమ్మెల్సీ కవిత చేయూత...

- ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్ ఏర్పాటుకు సహకారం
- సోమవారం నాడు స్వయంగా కేసీఆర్ జిరాక్స్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత



**తొలి అక్షరం/దంతాలపల్లి 24:** బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను, పార్టీ అధినేత కేసిఆర్ అభిమానులకు ఎప్పుడూ అండగా నిలిచే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఓ కార్యకర్తకు చేయూతను అందించి మరోసారి తన గొప్పమనసు చాటుకున్నారు. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం రామానుజాపురం గ్రామానికి చెందిన చిర్రా సతీష్ కుటుంబం 2001లో పార్టీ ఆవిర్భావం నుంచి బీఆర్ఎస్ కార్యకర్త, కెసిఆర్ వీరాభిమాని, చిన్ననాటి నుంచి వినికిడి సమస్య ఉన్న సతీష్ డిగ్రీ పూర్తి చేశారు అయితే స్వయం ఉపాధి కోసం జిరాక్స్ మిషన్, లాప్టాప్ ఇప్పిస్తే స్వయం ఉపాధి పొందుతానని ఇటీవల కెసిఆర్ జన్మదినం రోజున ఎమ్మెల్సీ కవితకు సతీష్ మెసేజ్ చేశారు వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆయన స్వయం ఉపాధి కావలసినవి సమకూర్చారు. జిరాక్స్ సెంటర్ ఏర్పాటు చేసుకోవడానికి సహకారం అందించడమే కాకుండా దాన్ని సోమవారం నాడు రామానుజపురం కు విచ్చేసి స్వయంగా ఎమ్మెల్సీ కవిత ప్రారంభించారు.

## పోలింగ్ కేంద్రాల్లో తనిఖీలు

- తాసిల్దార్ నాగరాజు, తొర్రూర్ డిఎస్పి కృష్ణ కిషోర్



**తొలి అక్షరం/నరసింహులపేట ఫిబ్రవరి 24:** ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలోనర్సింహులపేట జెడ్పిస్ స్ హై స్కూల్ ల్లో పోలింగ్ కేంద్రాలని పరిశీలిస్తున్న,డీఎస్పీ తొర్రూరు కృష్ణ కిషోర్, స్థానిక తహసిల్దార్ నాగరాజు అనంతరం వారు మాట్లాడుతూపట్టభద్రులు మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 27న జరగనున్న పోలింగ్ నిర్వహణకు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పట్టభద్రుల ఓటర్లకు ఇబ్బంది కలగకుండా వరుస క్రమం ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రంలో నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీటి వసతి ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలింగ్ సమయంలో ఓటర్లు ఎండ తీవ్రతకు గురికాకుండా ఉండే విధంగా టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. అవాఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు, బారీకేడ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో సిఐ తొర్రూరు గణేష్,ఎస్ఐ సురేష్ రామ్మోహన్ ఎన్ఆర్ఐ అఖిల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో చోక్ల తండా నుండి బయ్యారం వరకు బీటి రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి


- ఈ బీటీ రోడ్లు పనులు వెంటనే పూర్తి చేసి ప్రజల ప్రాణాలను ఆక్సిడెంట్ కాకుండ కాపాడాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ

**తొలి అక్షరం/బయ్యారం ఫిబ్రవరి 24:** మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం కేంద్రంలో ఈరోజు జరిగినచోక్లా తండా నుండి వెంకట్రాంపురం మీదుగా బయ్యారం మండల కేంద్రానికి. మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణ పనులను తక్షణమేచేపట్టాలని డిమాండ్ చేస్తూ. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య. అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందిగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిటి రోడ్డు మంజూరై. పనులు ప్రారంభించి సుమారుగా ఐదు నెలలు కావస్తున్నది నేటి వరకు రోడ్డుకు ఇరువైపుల మట్టి పనులు అరకొరగా చేసి. రోల్ రింగ్ పనులు కూడా చేయకుండానే రోడ్డుపై ఉన్న బీటీని తొలగించి నందున రోడ్డుపై దొడ్డు కంకర ఉండడం వలన. ప్రజలు. వాహనదారులుఅనేక ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర పరిస్థితి ఏర్పడితే పగలే వెళ్లలే పరిస్థితి లేదు. రాత్రిపూట అసలు వెళ్లే పరిస్థితి లేదు. ప్రస్తుతం ఉన్న బిటి రోడ్డును తొలగించి రెండు నెలలు కావస్తుంది నేటికీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టకపోవడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సదర్ కాంట్రాక్టర్ మాత్రం సాకులు చెబుతూఏమి పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్నాడు. ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డ ప్రజా ప్రతినిధులు. అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ చోద్యం చూస్తున్నారని వారు అన్నారు. రోడ్డు అద్వానంగా ఉండడం వలన గౌరిమల్ల. గౌరారం.లక్ష్మీ నరసింహ పురం. బాలాజీ పేట. బాల్య తండా. వెంకటరాంపురం గ్రామపంచాయతీల ప్రజలు వాహనదారులు. బయ్యారం మండల కేంద్రానికి మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి నిత్యం అనేక పనుల మీద వెళ్తుంటారు. వాహనదారులకు. బాటసారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. యాక్సిడెంట్లు కూడా జరుగుచున్నవి. కావున ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకొని వెంటనే బీటీ రోడ్డు పనులను ప్రారంభించి పూర్తి చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం. జాప్యం చేయడం వలన యాక్సిడెంట్లు జరిగే ప్రమాదం ఉన్నది. దీనికి ప్రభుత్వ అధికారులు .కాంట్రాక్టర్లే బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని తెలుపుతున్నాం. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఎం యాకన్న. తుడు వీరభద్రం. ఎన్ రాకేష్ డివిజన్ నాయకులు రామగిరి బిక్షం.రామచంద్ర మురళి ఏపూరి వీరభద్రం.బొల్లం సోమక్క. గుడిబోయిన రమేష్ గుగులోత్ భద్ర. టి హుస్సేన్. చందు శోభన్. గోగుల సాయి అజ్మీర రాజు.రాము.ఎల్ హర్సింగ్. కొత్త సికేస్. గుగ్గులోతు రామారావుతదితరులు పాల్గొన్నారు.



# 800 సం, క్రితం వెలసిన స్వయంభూ శ్రీ అనంత పద్మనాభ స్వామి

- స్వామివారిని దర్శించుకున్న ఏఐసీసీ జాతీయ కార్యదర్శి వంశీ చంద్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- స్వామివారిని దర్శించుకున్న బీసీ మహాసభ యువత అధ్యక్షుడు శ్రీధర్ వర్మ ముదిరాజ్
- ఎమ్మెల్యే శంకర్‌ను, వంశీచంద్ రెడ్డిని శాలువాతో సత్కరించిన శ్రీధర్ వర్మ





**తొలి అక్షరం/కొత్తూరు,ఫిబ్రవరి24:** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో దాదాపు 800 సంవత్సరాల క్రితం వెలసిన స్వయంభు శ్రీ అనంతపద్మనాభ స్వామి ఆలయ ఉత్సవాలలో భాగంగా నేడు కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఏఐసిసి జాతీయ కార్యదర్శి వంశీచంద్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్తూరు మాజీ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి నాయకులు హరినాథ్ రెడ్డి పాల్గొని స్వామివారి సేవలో తరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ మహాసభ యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్ పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఏఐసీసీ జాతీయ కార్యదర్శి వంశీచంద్ రెడ్డి ని మరియు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ వర్మ ముదిరాజ్ మాట్లాడుతూ పురాతన దేవాలయాలను పునరుద్ధరించి వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత హైందవ సమాజం పై ఉందని అన్నారు. ఇలాంటి పురాతన దేవాలయం అందులోనూ స్వయంభు శ్రీ అనంతపద్మనాభ స్వామి ఆలయం మన నియోజకవర్గంలో ఉండడం మన అదృష్టం అని అన్నారు. ఈ ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దవలసిన అవసరం ఎంతైనా ఉందని శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయాలు చాలా అరుదుగా ఉంటాయి కాబట్టి స్వామి వారు చాలా విశిష్టత కలిగి ఉంటాడు. ఈ ఆలయాలను అభివృద్ధి చేసి పూర్వ వైభవాన్ని తీసుకువచ్చిన ఆలయ ధర్మకర్తలకు మరియు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నకు అలాగే ఏఐసీసీ జాతీయ కార్యదర్శి వంశీచంద్ రెడ్డికి తన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కొత్తూరు మండలం అంబటి ప్రభాకర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ సుదర్శన్ గౌడ్, ఎంపీపీ శివ శంకర్ గౌడ్, అలాగే జడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి, దేవేందర్ ముదిరాజ్, బీసీ మహా సభ గౌరవ అధ్యక్షులు గూడూరు ఆంజనేయులు ముదిరాజ్, మంకాల శ్రీశైలం, రాజు గౌడ్, లక్ష్మణ్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు అంబటి ప్రభాకర్ మాట్లాడుతూ, ఆధ్యాత్మికం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని సన్మార్గంలో నడవాలని ఆ భగవంతుని ఆశీర్వాదాలు అందరికీ ఉండాలని అన్నారు.

# అక్రమంగా నిల్వచేసిన పీడీఎస్ బియ్యం పట్టివేత

- సుమారు 80వేల విలువగల 32 కింటన్ల పిడిఎస్ బియ్యం స్వాధీనం
- నిందితుడుపై కేసు నమోదు చేసిన చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి



**తొలి అక్షరం/చెన్నారావుపేట ఫిబ్రవరి 24:** చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని బొడుతండ గ్రామానికి చెందిన మాలోత్ వాగ్యా ఇంటి సమీపంలోని షెడ్ లో అక్రమంగా నిలువచేసిన పిడిఎస్ బియ్యం విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి మరియు వారి బృందం పీడీఎస్ బియ్యం స్వాధీనం చేశారు. పోలీసుల వివరాల ప్రకారం నెక్కొండ మండలానికి చెందిన మహమ్మద్ మేబెల్లి కుమారుడు మహమ్మద్ పాషా వయస్సు 40 అనే వ్యక్తి ఈ అక్రమ పిడిఎఫ్ బియ్యం రవాణాకు కారకులని తెలిపారు.అక్రమ రవాణా చేయడానికి పిడిఎస్ బియ్యం నిలువచేసిన మహమ్మద్ పాషాపై సోమవారం చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# యువత స్వయం ఉపాధి రంగాల్లో ముందుండాలి

- టీ పార్క్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి






**తొలి అక్షరం/నందిగామ, ఫిబ్రవరి24:** యువత స్వయం ఉపాధి రంగాల్లో ముందుండాలని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని ఉమ్మడి చేగూర్ గ్రామానికి చెందిన మొగిలిగిద్ద సురేష్ గౌడ్, అన్నారం నర్సిమ,నూతనంగా ఏర్పాటు చేసిన టీ పార్క్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు. హాజరైన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని టీ పార్క్ యాజమాన్యం సాదరంగా ఆహ్వానించి సన్మానించగా ఎమ్మెల్సీ టీ పార్కును ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా నాగరకుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ టీ పార్క్ యాజమాన్యానికి అభినందనలు తెలుపుతూ స్వయం ఉపాధి ద్వారా వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి చెంది ఆర్థిక అభివృద్ధి దిశగా అడుగులు వేసి వ్యాపారాన్ని మరింతగా విస్తృతం చేయాలని,వ్యాపారంలో ఓపిక, స్వచ్ఛత ద్వారా వ్యాపార రంగంలో రాణిస్తామని టీ పార్క్ యాజమాన్యానికి శుభాకాంక్షల ద్వారా సూచించారు.ఈ కార్యక్రమం లో మాజీ పిఎసిఎస్ చైర్మన్ విట్టల్,పిఎసిఎస్ చైర్మన్ గొర్లపల్లి అశోక్,మాజీ సర్పంచ్ లు గోవింద్ అశోక్ జెట్ట కుమార్,రాజు, నాయకులు,సాములయ్య,మంచనపల్లి శ్రీనివాస్ గౌడ్,నర్సపగూడ భూపాల్,రమేష్, జాలగూడెం శ్రీశైలం,వీర్లపల్లి పాండు,కూతురు బుచ్చయ్య, బండ నర్సింలు,జెట్ట కుమార్ (ఆర్ కే), బండి రమేష్, జెట్ట మహేందర్,బండ కుమార్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# 7వ రోజు స్కూలు విద్యార్థులకు కంటి పరీక్షలతోపాటు, గుడ్డే బిస్కెట్లు , వాటర్ బాటిల్‌ల పంపిణి

- పంపిణీ కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి
- కార్యక్రమంలో జె.శ్రీనివాసులు హెల్త్ ఎడ్యుకేటర్



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి24:** తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు సార్ షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 7వ రోజు కంటి చూపు లోపాలు ఉన్న విద్యార్థులకు కంటి వైద్యులతో ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల వారి కంటి చూపు లోపాల కు, అనుగుణంగా కంటి అద్దాలను గుర్తించి, తెలంగాణ ప్రభుత్వ నుండి తెప్పించి విద్యార్థులకు అందజేస్తారు. ఈ కంటి పరీక్షలకు శంషాబాద్ నుండి, మహేశ్వరము నుండి, అమనగలు నుండి మరియు షాద్నగర్ డివిజన్ నుండి ప్రతిరోజు ఆర్ బి ఎస్ కే వాహనాల ద్వారా ఆర్ బి ఎస్ కె వైద్య అధికారులు విద్యార్థులను షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చి కంటి పరీక్షలు జరిపించుకొని మళ్లీ తిరిగి వారి వారి స్కూళ్లకు మరియు హాస్టళ్లకు చేరవేస్తున్నారు. ప్రస్తుతము వేసవి కాలము ఎండలు ఎక్కువగా ఉండడం వలన ప్రభుత్వము విద్యార్థులకు ఏర్పాటు చేసిన గుడ్ డే బిస్కెట్లు మరియు వాటర్ బాటిలను షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మరియు హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈరోజు మొత్తము 281మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఈరోజు వరకు మొత్తము 2581 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని డాక్టర్ శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యులు డాక్టర్ సౌజన్య, డాక్టర్ పద్మలత, డాక్టర్ పుష్పలత మరియు అత్తమ్మలజిస్ట్ లు రమేష్, నరేందర్ రెడ్డి, చంద్రశేఖర్, ఆర్ బి ఎస్ కే వైద్యులు డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ సంధ్య, డాక్టర్ రాగిణి, డాక్టర్ కార్తీక్, డాక్టర్ సంధ్య మరియు ఫార్మసిస్టులు, ఏఎన్ఎంలు మొదలగువారు పాల్గొన్నారు.

# ప్రజాశక్తి జర్నలిస్టుపై కుక్క దాడి

- దాడిలో గాయాల పాలైన చింత వెంకన్న
- స్కూల్లో పిల్లలు ఉండగానే కుక్కల స్వైర విహారం







**తొలి అక్షరం/మరిపెడ ఫిబ్రవరి 24:** మహబూబా బాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని సీతారాంపురం స్కూల్లో చింత వెంకన్న, ప్రజాశక్తి, రిపోర్టర్, సీతారాంపురం స్కూల్ కు, పని నిమిత్తం వెళ్లగా, స్కూల్లో విచ్చలవిడిగా తిరుగుతున్న కుక్క కరవడం జరిగింది ,స్కూల్లో పిల్లలు, వంట వండుతున్నావాళ్లు, పిల్లల తల్లిదండ్రులు కూడా వస్తు ఉంటారు పోతూ ఉంటారు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తిరుగుతున్నారు, ఇలా కుక్కలు స్కూల్లో విచ్చలవిడిగా తిరుగుతున్నాయి, అని స్కూల్ హెడ్మాస్టర్ ని కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి, కుక్క కరిసింది అని వెళ్లి స్కూల్ లో అడగగా దురుసుగా సమాధానం చెప్పడమే కాకుండా కనీసం పట్టించుకోని దుస్థితి ఏర్పడింది అంటూ సీతారాంపురం స్కూల్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల గురించి మాట్లాడుతూ ఇంత నిర్లక్ష్యం వహించిన వారిపై తక్షణమే పై అధికారులు చర్యలు తీసుకోవాలి అని కోరారు

# ఏఎల్‌టి పబ్లికేషన్ పుస్తకాలను న్యాయశాఖ ఉద్యోగులకు బహుకరించిన విశ్వ

- చట్టాల అమలులో న్యాయవాదుల పాత్ర కీలకం

**తొలిఅక్షరం/గార్ల, ఫిబ్రవరి 24:** మహబూబాద్ జిల్లా మండల కేంద్రంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో చట్టాల అమలులో న్యాయవాదుల పాత్ర కీలకమని ప్రముఖ న్యాయవాది విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల అన్నారు. సోమవారం నాడు మహబూబాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో పాత, కొత్త క్రిమినల్ మేజర్ చట్టాల టేబుల్స్ తో ఉన్నటువంటి ఏఎల్టి పబ్లికేషన్ పుస్తకాలను న్యాయవాదులకు, న్యాయశాఖ ఉద్యోగులకు విశ్వ బహూకరించారు. అనంతరం విశ్వ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో, చట్టాల అమలులో గణనీయమైన పాత్ర పోషిస్తున్నది న్యాయవాదులేనని అయన అన్నారు. ప్రజా ఆమోదం లేని చట్టాలు ఆచరణలో అమలుకు నోచుకోవని ఆయన అభిప్రాయపడ్డారు. చట్టసభలకు ఎన్నికవుతున్న ప్రజాప్రతినిధులు అశేష ప్రజానీకాన్ని దృష్టిలో పెట్టుకొని చట్టాలను రూపొందించాలని అన్నారు. ఉన్నత వర్గాలకు తమ ఆనంగులకూ ఉపయోగపడే చట్టాలను చేసినట్లయితే ఆ ప్రజా ప్రతినిధులను ప్రజలు నిర్ద్వందంగా తోసిపుచ్చుతారని అన్నారు.ఇండియన్ పీనల్ కోడ్ 1860 స్థానంలో భారతీయ న్యాయ సంహిత 2023, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973 స్థానంలో భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872 స్థానంలో భారతీయ సాక్ష్య అధినయం 2023 చట్టాలను ఈ పుస్తకాలలో సెక్షన్లవారిగా పొందుపరచడం జరిగిందని ఈ సందర్భంగా విశ్వ తెలిపారు. ఈ పుస్తకాలు న్యాయవాదులకు చాలా ఉపయుక్తంగా ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది మామిడాల సత్యనారాయణ, మహబూబాబాద్ జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పోలేపల్లి శ్రీనివాస్, న్యాయవాదులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, భూక్య మోహన్ నాయక్, నీరిటి రాజమణి, సూర్ణపాక హరిబాబు, తోనకనూరి సైదులు, విజయ, వి. రామకృష్ణ, జె. ఎఫ్. సి. ఎం. కోర్టు సూపరిండెంట్ వూడుగుల సంతోష్, అదనపు జె.ఎఫ్. సి.ఎం. కోర్ట్ సూపరిండెంట్ డోలి అనిల్ కుమార్ తదితరులకు ఈ పుస్తకాలను విశ్వ బహూకరించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కుర్ర మున్నాభాయ్, వై.యాకన్న, జర్పుల సురేష్, భూక్య సురేష్, మణికొండ ప్రవీణ, న్యాయవాద క్లర్కులు సిహెచ్ కృష్ణ, భానోత్ వెంకన్న, సింగం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- గురువుకు పాదాభివందనాలు చేసిన పూర్వ విద్యార్థులు



**తోలి అక్షరం/మరిపెడ ఫిబ్రవరి 24:** ఆచార్యదేవోభవ అనే నినాదాన్ని నిజం చేస్తూ ఖమ్మం రఘునాధపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ దార యాదగిరి ఆధ్వర్యంలో 1980 సంవత్సర కాలంలో తిరుమలాయపాలెం సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహము నందు చదివిన పూర్వ విద్యార్థులు వార్డెన్ సారుగా పనిచేసిన మహబూబాద్ జిల్లా జయ్యారం స్థానికులు వీరబోయిన వెంకయ్య సతీమణి వెంకటమ్మ అకాల మరణం చెందిన సందర్భంగా ఆమె దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆమెకు ఘన నివాళులర్పించారు. వెంకయ్య వార్డెన్ సారు వద్ద క్రమశిక్షణతో పాటు విద్యనభ్యసించిన పలువురు వెంకయ్య వార్డెన్ సార్ భార్య వెంకటమ్మ దశదిన కార్యక్రమంలో సోమవారం పాల్గొని ఆయనకు ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వద్ద నేర్చుకున్న క్రమశిక్షణను విద్యను గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థులు భావోద్వానికి గురై గత స్మృతులను నెమర వేసుకుని ఆయన పాదాలకు సాష్టాంగ నమస్కారాలు చేసి పలువురు చూపరలను ఆశ్చర్యానికి గురి చేసి గురుభక్తిని ఘనంగా చాటుకున్నారు. వార్డెన్ వెంకయ్య కూడా ప్రతి చర్యగా వారిని కౌగిలించుకొని తన శిష్యుల పట్ల తనఅంతులేని అభిమానాన్ని చాటుకున్నారు. ఇంకా తన పట్ల ఇంత గౌరవాన్ని ప్రదర్శిస్తున్నందుకు కన్నీటితో ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. తన ఆహ్వానాన్ని మన్నించి ముకుమ్మడిగా పూర్వ విద్యార్థులు వచ్చినందుకు బాధలో కూడా ఆయన వారి పట్ల కృతజ్ఞతా భావాన్ని వ్యక్తపరిచారు. తన శిష్యులు ఆయుష్ ఆరోగ్యాలతో గొప్ప ప్రయోజకులుగా ఉన్నందుకు ఆయన చాలా గర్వపడుతూ సంతోషించారు. ఆయన దగ్గర ఉండి పూర్వ విద్యార్థులకు ప్రేమగా ఇష్ట బంతి కార్యములో భోజనం స్వహస్తాలతో వడ్డించి వాళ్ళు ఇష్ట పూర్తిగా తింటుంటే ఆయన కళ్ళల్లో ఆనందం కనిపించి బాధలో కూడా కన్నీటి ఆనంద భాష్పాలుకార్చారు. ఈ కార్యక్రమంలో వెంకయ్య వార్డెన్ సార్ పూర్వ విద్యార్థులు దార యాదగిరి, పి మల్లయ్య, మెంటం వెంకటేశ్వర్లు, పి వెంకన్న, కె వెంకటయ్య, గాదరి బాబు, ఎస్ రవి, కె రాఘవులు, కందుల ఓంకార్, ఇర్రి రామస్వామి,పాల్గొన్నారు.

# దాతృత్వం చూపిన “అమ్మప్రేమ స్వచ్ఛందసంస్థ”

**తొలి అక్షరం/నెల్లికుదురు, ఫిబ్రవరి 24:**నిరుపేద డ్రైవర్ పట్ల మనస్సు ఉంటే మార్గం లేదు అని నిరుపేద డ్రైవర్ కు అమ్మ ప్రేమ స్వచందసంస్థ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలను అందజేశారు.నెల్లికుదురు మండల కేంద్రము నకు చెందిన ఆకారపు చారి ( డ్రైవర్ )ఆటోల వద్ద సీరియల్ రాస్తు తన జీవితాన్ని ధారపోసి గత మూడు దశాబ్దాలకు పైగా ఆటో వాళ్ళ అడ్డ దగ్గర వారు ఇచ్చేచిరు ఆర్థిక సహాయంతో జీవితాన్ని వెల్లదిస్తూ సమయం లో వస్త్రములు, చినిగి ఉండుట సూచి అమ్మ ప్రేమ స్వచ్ఛంద సంస్థ అద్యక్షులు బొల్లం ఎల్లయ్యమన నస్సు చలించి ఆటో డ్రైవర్ చారికి నూతన వస్త్రములుబొల్లం ఎల్లయ్యఅందజేశారు.అమ్మ ప్రేమస్వచ్ఛంద సంస్థ దాతృత్వం చూపించడం పట్ల పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో పెరుమాడ్ల పుల్లయ్య, హేచ్ వెంకన్న, ఎండి అక్బర్ ,వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



# టాప్ సన్ వెంకటేష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య

### కొంకళ్ళ చెన్నయ్య తో పాటు 24వ వార్డు కంటెస్టెడ్ కౌన్సిలర్ ఇంజమూరి గోపాల్



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి24:** కరడు కట్టిన కాంగ్రెస్ వాది, అందరి అభిమానాన్ని చూరగొన్న 24వ వార్డు సభ్యుడు కరదాసు (టాప్ సన్ )వెంకటేష్ ఉమా దంపతులకు 30వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా షాద్నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మరియు కాంగ్రెస్ నాయకులు ఇంజమూరి గోపాల్, ఎద్మ రఘు మారెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకుడు రమేష్, బీఆర్ఎస్ నాయకుడు పల్లె శ్రీనివాస్ రెడ్డి, 24వ వార్డు సభ్యుడు హరిబాబు కలిసి పూలదండలు శాలువాతో సన్మానించి సత్కరించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా షాద్నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య మాట్లాడుతూ టాప్ సన్ వెంకటేష్ తో తనకు 30 ఏళ్ల అనుబంధం ఉందని, రాజకీయపరంగా తనకు ఎంతో సన్నిహితుడని, 30 సంవత్సరాల నుంచి సొంతం అన్నదమ్ములు లాగా మెలుగుతున్నామని, ఈ వివాహ వార్షికోత్సవం శుభ సందర్భంగా నిండు నూరేళ్లు మరిన్ని వార్షికోత్సవాలు జరుపుకొని, ఈ జంట సుఖ సంతోషాలతో గడపాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని, కరదాసు వెంకటేష్ కుటుంబం ఆర్థిక సంపత్తితో వెలుగుంది అందరి అభిమానం చూరగోనా లని ఆ దేవదేవుడు వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉండి, ఆయన కృప కరుణ కటాక్ష వీక్షణాలు వారి కుటుంబం పై ఉండి ఏడేడు తరాలు ఆ కుటుంబం పేరు కరదాసు వంశంలో నిలవాలని ఆకాంక్షించారు.

# సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే...

### ● ఆర్‌టిసి కాలనీలో ఘనంగా శివ పార్వతుల కల్యాణ మహొత్సవం ● పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి24:** షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ టిసి కాలనీ లో ఏర్పాటు చేసిన శివ పార్వతుల కల్యాణ మహొత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు,దేవస్థాన కమిటీ వారు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించి సత్కరించిన తర్వాత శివపార్వతుల కళ్యాణ మహొత్సవ సందర్భంగా జరుగు అనేక పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్సీ పాల్గొని కళ్యాణ ఉత్సవ పూజా కార్యక్రమాలలో కడు భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని తిలకించి ఆనంద పరవశులయ్యారు.కళ్యాణ మహొత్సవ అనంతరం వీరశైవ వేద పురోహితులచే తీర్థప్రసాద ఆశీర్వచనాలు అందుకున్నారు. కళ్యాణ మహొత్సవ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ ముల్లోకాలను ఏలే ముక్కంటి, ఏడేడు లోకాలను ఏలే జగన్మాత పార్వతీదేవి కళ్యాణ మహొత్సవం సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ మనశ్శాంతితో పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని, ఆర్థిక సంపదలతో తులతూగాలని,ఇలాంటి కళ్యాణ మహొత్సవ కార్యక్రమాలతో ప్రజలందరి మధ్య సఖ్యతతో కూడిన భక్తి భావం పెరగాలని అందరూ క్షేమంగా ఉండేలా ఆ ఆది దంపతుల దీవెనలు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ శాంతమ్మ సుధీర్,8 వార్డు ప్రెసిడెంట్ బిక్షపతి,విష్ణుమూర్తి ,శేఖర్ నవనీత్నాథ్,నారాయణ రెడ్డి,కేపీ చారీ,మురళీ గౌడ్ అంబటిశేఖర్, విజయ,కృష్ణవేణి,పద్మమ్మ, జగదీష్ పరమేష్, నారాయణ రెడ్డి, రమేష్, శరణయ్య,చంద్రశేఖరప్ప, బాల బ్రహ్మ చారీ, జగదీష్,బాబ్లు, కాటా సుధీర్,రఘు పాల్గొన్నారు.

## తెలంగాణ-క్వీన్స్ ల్యాండ్‌ల సంయుక్త మైనింగ్‌కు

# నోడల్ ఏజెన్సీగా సింగరేణి



### ● సింగరేణిలో అధికోత్పత్తి, ఆధునిక రక్షణ సాంకేతికత, శిక్షణలో క్వీన్స్ లాండ్ సహకారం ● క్వీన్స్ ల్యాండ్ రాష్ట్ర ప్రతినిధి బృందంతో జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**తొలి అక్షరం/గోదావరిఖని: ఫిబ్రవరి 24:** భారతదేశంలో కీలక ఖనిజాల మైనింగ్ లో తెలంగాణ రాష్ట్రం ప్రధాన భూమిక పోషించనుందని, క్వీన్స్ లాండ్ (ఆస్ట్రేలియా) ప్రభుత్వంతో కీలక ఖనిజాల టెక్నాలజీ, మైనింగ్ రంగంలో పరస్పర సహకారం, భాగస్వామ్యానికి ముందడుగు వేయడం గొప్ప శుభ పరిణామమని, ఇది తెలంగాణ రాష్ట్ర మైనింగ్ చరిత్రలో కీలక మైలురాయిగా నిలిచిపోనున్నదని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి క్వీన్స్ లాండ్ బృందానికి తన అభినందనలు తెలియజేశారని పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం క్వీన్స్ ల్యాండ్ (ఆస్ట్రేలియా) రాష్ట్ర ఆర్థిక, వాణిజ్య, ఉపాధి, శిక్షణ శాఖ మంత్రి రోస్ బేట్స్, మరియు ఆ రాష్ట్ర అధికారుల బృందంతో నిర్వహించిన కీలక ఖనిజాల ఉత్పత్తి, వ్యాపార విస్తరణ అవకాశాల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలో విద్యుత్ వాహనాలు సోలార్ విద్యుత్, బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్ లకు విపరీతమైన డిమాండ్ ఉన్న నేపథ్యంలో ఈ రంగానికి అవసరమైన వనడియం, కోబాల్ట్, ఇండియం, క్రోమియం, టైటానియం వంటి 11రకాల కీలక ఖనిజాలు ఎంతో అవసరమై ఉన్నాయని, ఇప్పటివరకు ఈ కీలక ఖనిజాలను విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామన్నారు. ఖనిజాల లభ్యత క్వీన్స్ లాండ్ లో అధికంగా ఉన్నందున వీటి ఉత్పత్తి, విక్రయానికి పరస్పర లబ్ధి చేకూరే వ్యాపార ఒప్పందంపై ప్రాథమికంగా అవగాహనకు వచ్చామన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రం 2029-30 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యాన్ని సాధించడం ద్వారా దేశానికే అదర్శప్రాయంగా నిలవాలని ప్రణాళికలు అమలు జరుపుతోందని, ఈ విషయంలో క్వీన్ లాండ్స్ సహకారం తీసుకునే అవకాశం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం, క్వీన్స్ ల్యాండ్ మధ్య సంయుక్త మైనింగ్, మినరల్ వ్యాపారానికి సింగరేణి సంస్థ ఒక నోడల్ ఏజెన్సీగా నియమిస్తున్నామన్నారు. సింగరేణి సంస్థ ఇప్పటికే క్వీన్స్ లాండ్స్ తో రక్షణకు సంబంధించి సిమ్టార్స్ తో, మైనింగ్ మరియు టెక్నాలజీకి సంబంధించి సి.ఎస్.ఐ. ఆర్.ఓ. తదితర సంస్థలతో ఒప్పందాలు చేసుకొని సేవలు పొందుతుందని, ఇప్పుడు క్వీన్స్ ల్యాండ్ మంత్రి సమక్షంలో కీలక ఖనిజాల వెలికితీత, భారీ ఖనిజ ఉత్పత్తి యంత్రాలు సాంకేతికత, రక్షణ పెంపుదలకు, వెంటిలేషన్ మెరుగుదల, ఎక్కువ లోతులో ఉన్న బొగ్గు నిల్వల తవ్వకానికి సంబంధించి ఆధునిక సాంకేతికత తదితర అంశాలపై పరస్పర అవగాహనతో వ్యాపార ఒప్పందం కోసం ముందుకు పోతుందన్నారు. త్వరలోనే పై అంశాలపై అధ్యయన, అవగాహన కోసం సింగరేణి నుంచి బృందాన్ని క్వీన్స్ లాండ్ కు పంపుతున్నట్లు తెలిపారు. క్వీన్స్ ల్యాండ్ ఆర్థిక వాణిజ్య శిక్షణ మరియు ఉపాధి శాఖ మంత్రి రోస్ బేట్స్ మాట్లాడుతూ, మైనింగ్ రంగంలో అపారమైన అనుభవం ఉన్న సింగరేణితో ఇప్పటికీ తమతో గల సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఇక్కడికి రావడం జరిగిందన్నారు. కీలక ఖనిజాలైన కోబాల్ట్, టైటానియం, గ్రాఫైట్, క్రోమియం, టంగ్ స్టన్, యాంటీమోనీ, రీనియం, ఇండియంతో పాటు రేర్ ఎర్త్ మినరల్స్ వంటి కీలక ఖనిజాలను తమతో కలిసి ఉత్పత్తి చేయడానికి ఉమ్మడి భాగస్వామ్యంపై ప్రాథమికంగా అవగాహనకు వచ్చామన్నారు. సౌర విద్యుత్, పవన విద్యుత్ రంగాలలో తమ తరఫున పూర్తిగా సహకరిస్తామన్నారు. తెలంగాణ-క్వీన్స్ లాండ్ రాష్ట్ర తమ మైనింగ్ మరియు మినరల్ వనరుల సద్వినియోగ వ్యాపారాలకు నోడల్ అధికారులను నియమిస్తామని శ్రీమతి రోస్ బేట్స్ తెలిపారు. మార్చి నెలలో క్వీన్స్ లాండ్ లో పెద్ద ఎత్తున నిర్వహించే వ్యాపార సదస్సుకు రావాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆహ్వానం పలికారు. సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ స్వాగతం పలుకుతూ సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలు అవకాశాలు అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆస్ట్రేలియా మంత్రి రోస్ బేట్స్ తో పాటు క్వీన్స్ లాండ్ ప్రభుత్వ చీఫ్ ఆఫ్ స్టాఫ్ మైఖేల్ నెగెర విచ్, వాణిజ్య పెట్టుబడుల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జస్టిన్ మెక్ గోవాన్, సౌత్ ఏషియా పెట్టుబడుల సీనియర్ కమిషనర్ అభినవ్ భాటియా, సౌత్ ఏషియా సీనియర్ డైరెక్టర్ మునిష్ కౌశల్, సింగరేణి సంస్థ నుండి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేష న్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ , జీఎం కో-ఆర్డినేషన్ ఎస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ సి.పి. మనోహర్, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ డి.రవి ప్రసాద్ పాల్గొన్నారు.

## అప్పుల బాధతో పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య



**తొలి అక్షరం/మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 24:** మండలంలో తన వ్యవసాయ భూమిలోని చెట్టుకు ఉరి వేసుకొని రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటనకు సంబంధించి. మొగుళ్ళపల్లి ఎస్సై బొరగల అశోక్ అందించిన సమాచారం మేరకు. మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన రైతు అరకంతపు రాజు (38) గ్రామ శివారులోని తనకు ఉన్నటువంటి నాలుగు ఎకరాల వ్యవసాయ భూమిలో. పంట సాగు చేసేందుకుగాను అప్పులు చేసి పత్తి, మిర్చి పంట వేయగా పంట దిగుబడి రాక ఆర్థికంగా తీవ్ర నష్టపోయిన రైతు అరికంతపు రాజు తీవ్ర మనస్థాపానికి గురియై ఆదివారం రాత్రి 10:30 గంటల సమయంలో. తన భార్యకు మిర్చి తోటకు నీళు పెట్టి వస్తానని చెప్పి. తిరిగి రాకపోవడంతో. సోమవారం ఉదయం 6:30 గంటల సమయంలో. పంట చేనులోని వేప చెట్టుకు తన లుంగీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని భార్య అరికాంతపు కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి. అశోక్ తెలిపారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే సమ్మె తప్పదు.!

### - మెడికల్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జిల్లపల్లి సుధాకర్




**తొలి అక్షరం/వరంగల్,ఫిబ్రవరి 24:** కాకతీయ వైద్య కళాశాల మెన్స్ ఉమెన్స్ హాస్టల్ నందు పని చేస్తున్న వర్కర్స్‌కు 7 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ KMC మెయిన్ గేట్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది తేది 03-03-2025 లోపు పెండింగ్ వేతనాలు చెల్లించని పక్షం లో 04-03- 2025 రోజునుండి సమ్మె చేస్తామని తెలియచేయడం జరిగింది కావున ఇప్పటికైనా కార్మికులకు రావలసిన 7 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ప్రిన్సిపాల్ Dr కాటం రాంకుమార్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో KMC బ్రాంచి నాయకులు అల్లం రమేష్,దేవరకొండ రాణి, కే పరమేష్, బిట్ల రాము, పల్లె రాజకుమారి బరుపాటి యాకయ్య , హన్మకొండ రవి,మేకల బాబు, MD, అతిక్, మంద కవిత , డి రమేష్ ,మేకల సుమన్ , కే.సునీత , పి నరేష్ పాల్గొన్నారు

## నేడు డయల్ యువర్ డిపో మేనేజర్



**తొలి అక్షరం/పరకాల, ఫిబ్రవరి 24 :** పరకాల డిపో పరిధిలోని వివిధ మండలాల ప్రజలకు, వ్యాపారస్తులకు, ఉద్యోగులకు విద్యార్థులకు విజ్ఞప్తి చేయునది ఏమనగా నేడు (మంగళవారం) మ.03.00 గం. ల నుండి 04.00 గం. ల వరకు “డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ప్రజలు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, విద్యార్థులు సెల్: 9666919190 కు డయల్ చేసి ఆర్టీసీ అభివృద్ధి తమ యొక్క అమూల్యమైన సలహాలు, సూచనలు అందచేసి సహకరించగలరని పరకాల డిపో మేనేజర్ రవి చందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రంజాన్ మాసం కోసం ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్ వల్లూరు క్రాంతి

**తొలి అక్షరం/సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24:** సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా రంజాన్ మాసం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు కలెక్టరేట్ లోని కార్యాలయంలో సోమవారం అధికారులతో సమావేశం నిర్వహి ంచారు. కలెక్టర్ మట్లాడుతూ పట్టణాలు, గ్రామాల్లో ఉన్న మసీద్ ల పరిసర ప్రాంతాలలో శానిటేషన్ సరిగ్గా ఉండాలని చెప్పారు.ఇఫ్తార్ విందులు ఏర్పాట్లు చెసే చోట్ల లో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ పి రూపేష్, సంబంధిత అధికారులు పాల్గోన్నారు.



# ఒకేసారి రెండు భాషల్లో తొలి భారతీయ సినిమా

## •యశ్‌కు మరో రికార్డు




కేజీఎఫ్ ఫ్రాంచైజీ తర్వాత కన్నడ స్టార్ హీరో యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ టాక్సిక్. పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. యశ్ 19వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త అభిమానులు, మూవీ లవర్స్‌ను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఈ మూవీని ఒకేసారి రెండు భాషల్లో షూట్ చేయనున్నారు. టాక్సిక్‌ను కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో చిత్రీకరించనున్నారు. భారీ స్థాయిలో ఒకేసారి రెండు భాషల్లో తెరకెక్కుతున్న ఇండియన్ మూవీగా నిలువనుంది టాక్సిక్. యశ్ ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో డబ్బింగ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. లేడీ సూపర్ స్టార్ నయనతార, బాలీవుడ్ నటి హ్యూమా ఖురేషి, తారా సుటారియా కీలక పాత్రలు పోషిస్తున్నారు. బ్రదర్–సిస్టర్ కథతో 1970స్ గోవా, కర్ణాటక బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా సాగనుందని ఇన్‌సైడ్ టాక్. కేజీఎఫ్ ఫ్రాంఛైజీ లాంటి గ్లోబల్ బ్లాక్ బస్టర్ ప్రాజెక్టు తర్వాత యశ్ కాంపౌండ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి. ఇప్పటికే మేకర్స్ వింటేజ్ టాక్సీ, రౌండప్ క్యాప్ పెట్టుకున్న యశ్ ప్రీ లుక్ విడుదల చేయగా సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది.

# ఇలాంటి అవకాశాలు ఒక్కసారే వస్తాయి : తమన్నా



మిల్కీ బ్యూటీ తమన్నా ఒకానొక సమయంలో టాలీవుడ్‌ను ఏలింది. వరుసగా సినిమాలు చేసి మంచి క్రేజ్ తెచ్చుకుంది ఈ అమ్మడు. తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరి సరసన సినిమాలు చేసింది. శ్రీ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ చిన్నది.. హ్యాపీడేస్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగులో బిజీగా మారిపోయింది. తమన్నా ప్రస్తుతం తెలుగులో సినిమాలు తగ్గించింది. హిందీ మీద ఎక్కువ ఫోకస్ పెట్టింది ఈ చిన్నది. తెలుగులో చివరిగా చిరంజీవి హీరోగా నటించిన భోళాశంకర్ సినిమాలో చేసింది. ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఇదిలా ఉంటే తమన్నా త్వరలోనే పెళ్లి పీటలెక్కనుందని వార్తలు వినిపిస్తున్నాయి. బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో రిలేషన్ లో ఉంది ఈ బ్యూటీ. ఇటీవల స్పెషల్ సాంగ్స్ లోనూ నటిస్తూ ఆకట్టుకుంటుందో. రీసెంట్ గా విడుదలైన 'స్త్రీ 2' చిత్రంలో తమన్నా స్పెషల్ సాంగ్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఓ వైపు సినిమాలు ,ఆరో వైపు స్పెషల్ సాంగ్స్ చేస్తూ ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. ప్రస్తుతం తెలుగులో ఓదెల అనే సినిమా చేస్తుంది. తాజాగా తమన్నా చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. జీవితంలో ఒక్కసారే ఇలాంటి సినిమాల్లో నటించే అవకాశం వస్తుంది. కాశీలో ఈ చిత్రం ప్రారంభించిన నాటి నుంచి ఇందులో మ్యాజిక్ ఉందనే భావన కలిగింది. మేము ఏదైతే మ్యాజిక్ ఫీలయ్యామో ఆడియన్స్ కూడా అదే ఫీలవుతారని ఆశిస్తున్నా అని తమన్నా తెలిపింది.



# రాజాసాబ్‌లో నా పాత్ర ఎంతో స్పెషల్


## •ప్రభాష్‌కు నేను పెద్ద ఫ్యాన్ : మాళవిక మోహనన్

కొత్త పరిశ్రమ, కొత్త భాష అనగానే కాస్త కంగారు పడ్డా. అయితే.. నిదానంగా అలవాటు పడ్డా. కొత్త నగరంలో కొత్త సంస్కృతిని ఆకళింపు చేసుకున్నా. ముఖ్యంగా తెలుగు భాషపై ఇష్టం, ఆసక్తి రెండూ పెరిగాయి. ఆ పదాలు పలికే విధానం, శబ్ధం నాకు నచ్చాయి.' అంటున్నది కేరళ కుట్టి మాళవిక మోహనన్. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్ 'ది రాజాసాబ్' గురించి ఆమె మాట్లాడింది. అందులో తన పాత్ర గురించీ, అనుభవాల గురించి ఆసక్తికరంగా వెల్లడించింది. "ది రాజాసాబ్' హారర్ కామెడీ మూవీ. ఇప్పటివరకూ నేను చేయని జోనర్. చాలా సినిమాల్లో హీరో పాత్ర ఎదిగే కొద్దీ స్త్రీ పాత్ర తగ్గిపోతూవుంటుంది. కానీ 'ది రాజాసాబ్'లో అలాకాదు. ఇందులో ఆద్యంతం నా పాత్ర బలమైనదే. అద్భుతమైన సన్నివేశాల్లో నటించాను. 'బాహుబలి' నుంచి ప్రభాస్‌కి నేను పెద్ద ఫ్యాన్. ఆయనతో కలిసి పనిచేయాలని కలలు కన్నా. సెట్‌లో ఆయన్ను చూసి ఆశ్చర్యపోయా. అంతపెద్ద స్టార్ చాలా నార్మల్‌గా ఉంటారు. సపోర్టివ్ కూడా. ఆయన ఉన్న ప్రదేశాన్నంతా కంఫర్టబుల్‌గా మార్చేస్తారు. మనతో సరదాగా గడుపుతారు. సెట్‌లో ఉన్న టీమ్ మొత్తానికీ మంచి ఫుడ్‌ని పంపిస్తారు. దగ్గరుండి బిర్యాని తినిపిస్తారు.. కామెడీ టైమింగ్‌తో నవ్విస్తారు. నిజంగా ప్రభాస్ చాలా స్వీట్.' అంటూ తెగ పొగిడేసింది మాళవిక మోహనన్.

# బాలీవుడ్‌లో స్త్రీ పాత్రలకు తక్కువ ప్రాధాన్యత : కంగనా

డైరెక్టర్ అనురాజ్ బసు దర్శకత్వం వహించిన గ్యాంగ్ స్టర్ చిత్రంతో కంగనా బాలీవుడ్ తెరంగేట్రం చేసింది. ఇందులో ఆమె నటనకు ప్రసంసలు అందుకుంది. ఆ తర్వాత ఫ్యాషన్ సినిమాతో సూపర్ హిట్ ఖాతాలో వేసుకుంది. ఈ చిత్రానికి ఉత్తమ సహాయ నటిగా జాతీయ అవార్డు అందుకుంది. హిందీలో క్వీన్, మణికర్ణక, తను వెడ్స్ మను వంటి చిత్రాలతో స్టార్ డమ్ అందుకుంది. తెలుగులో ప్రభాస్ నటించిన ఏక్ నిరంజన్ చిత్రంలో నటించింది కంగనా. ఈ మూవీతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యింది. ఆమె నటించిన తను వెడ్స్ మను సినిమా రూ.100 కోట్లు దాటిన తొలి హీరోయిన్ సెంట్రిక్ సినిమాగా నిలిచింది. ఇప్పుడు రాజకీయాల్లోకి అడుగుపెట్టింది. ముక్కుసూటిగా మాట్లాడడంతో బాలీవుడ్ పెద్దలు ఆమెను దూరం పెట్టారు. ఆమెకు అవకాశాలు రాకుండా అడ్డుకున్నారు. దీంతో తనే నిర్మాతగా మారి సినిమాలను నిర్మిస్తుంది. ఇప్పుడు బీజేపీ పార్టీలో చేరింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో హిమాచల్ ప్రదేశ్ లోని మండి నుంచి ఆమె ఎంపిగా పోటీ చేసి ఘన విజయం సాధించింది. తాజాగా బాలీవుడ్ పై షాకింగ్ కామెంట్స్ చేసింది కంగనా. బాలీవుడ్ సినిమాల్లో వివాహబంధాన్ని తప్పుగా చూపిస్తున్నారని ఆమె అన్నారు. అంతే కాదు బాలీవుడ్ సినిమాల్లో స్త్రీల విలువను తగ్గించే సందర్భాలెన్నో చూశాను అని కంగనా సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.





# వారే నా బెస్ట్ హీరోయిన్స్ : సమంత

ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో బెస్ట్ హీరోయిన్ ఎవరో సమంత తెలిపారు. పార్వతీ తిరువోతు (ఉల్లొళుక్కు), సాయి పల్లవి (అమరన్), నజ్రియా (సూక్ష్మదర్శిని), అలియా భట్ (జిగ్రా), అనన్య పాండే (సీటీఆర్‌ఎల్), దివ్య ప్రభ (ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్). వీరంతా రాక్‌స్టార్స్. ఇంకెవరినైనా మర్చిపోయి ఉంటే మరో వీడియో చేసి చెబుతా అని సరదాగా సంభాషించారు. "నెగెటివ్ ఆలోచనలను అధిగమించడానికి ప్రత్యేకంగా చేసేదేమీ లేదని, రెగ్యులర్‌గా చేసే మెడిటేషన్ తదితర వాటి వల్ల నెగెటివిటీ దూరం అవుతుందనుకుంటున్నా" అని తెలిపారు. ఇటీవల కొన్ని రోజులు ఫోన్‌కు దూరంగా ఉన్నా. మొబైల్ లేకపోవడంతో మరో ప్రపంచంలో ఉన్నట్టు అనిపించింది. దానికి ఎంతగా అడిక్ట్ అయ్యామో అర్థమైంది" అని సమంత అన్నారు. ప్రస్తుతం సమంత 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్'లో నటిస్తున్నారు. 'తుంబాడ్' ఫేమ్ రాహి అనిల్ బార్వే దర్శకత్వం వహిస్తున్నారు. తన నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్‌లో 'మా ఇంటి బంగారం' చిత్రాన్ని గత సంవత్సరం ప్రకటించారు. ఇప్పటిదాకా దానిపై మరో అప్‌డేట్ రాలేదు.